# చేరువ

రామానుజరావుకి రిటయిర్మెంటు రెండేళ్ళల్లోకి గెంతు కొచ్చింది.

సెకండరీగ్రేడు బడిపంతులుగా వుద్యోగంలో ప్రవేశించిన రామానుజరావు స్వయంకృషితో ప్రైవేటుగా ఇంటర్ పాసై బి.ఏ. పూర్తిచేసి చివరికి బి.ఇ.డి. అయ్యేడు.

లంచాలివ్వడం చేతగాక పోయినా అంచెలంచెలుగా కాలక్రమేణ వృద్ధిలో కొచ్చి చివరికి రామాపురం హైస్కూల్లో హెడ్మాస్టరు పదవి నలంకరించి అదృష్టపు ఆఖరి మెట్టు మీద నిల్చున్నాడు.

రామానుజరావుకి సంసారం బాదర బందీ ఏమీ వున్నట్టు కన్పించక పోవడంతో రామాపురం వూరి ప్రజలు ఆశ్చర్యపోయారు.

ఆ వూరికి బదిలీ అయిన కొత్తల్లో ఒకటి రెండు రోజులు హోటల్లో భోజనం చేసినా. . .మూడో రోజు రెడ్డిగారి డాబా

ఇంట్లో వున్న పక్క వాటా అద్దెకి తీసుకో గలిగేడు రామానుజరావు శని ఆదివారాల్లో వూరెళ్ళి రెండు గోనెసంచుల్లో వంటసామగ్రి ... పక్కె మంచం పడకకుర్చీ ... టేబులు ఫేను ... డొక్కు సైకిలు ... వగైరా వగైరా రామాపురానికి చేరవేసుకున్నాడు.

రెడ్డిగారింట్లో అద్దెకి దిగిన లగాయతు స్వయంపాకమే అంత వయసులోనూ రామానుజరావు ఓపిగ్గా రెండుపూటలా వంటచేసుకు తినటం గమనించిన రెడ్డిగారు నివ్వెరపోయారు.

ఓరోజురాత్రి భోజనాలయ్యేక అన్సర్ పేపర్లు దిద్దుకుంటూ ఈజీ చైర్లో కూర్చున్నాడు రామానుజరావు.

" ఏం మాష్టారూ...వూరెలా వుంది? ఇక్కడి వాతావరణం మీకు నచ్చిందా ? ముందు గదిలోకి అడుగు పెడుతూ ప్రశ్నించాడు రెడ్డిగారు.

"ఈ వూళ్ళో కొండంతఅండ మీరుండగా నాకేం లోటు చెప్పండి ... దయ చేయండి । ...... నిలబడే వున్నారేం ? కూర్చోండి..." మరీకుర్చీకేసి చెయ్యి చూపేడు రామానుజరావు.

తమరి భోజన కార్యక్రమం పూర్తి అయినట్టుంది..." కూర్చుంటూ అన్నాడు.

" ఆహా ! ఇంతకు ముందే ముగించేను! ... " పేపర్లు దిద్దేపని నిలుపు చేస్తూ బదులుపలికేడు రామానుజరావు.

"అవునూ...ఎన్నాళ్ళని మీరు వండుకో గలరు? ... వెంటనే మీ ఆడవాళ్ళని తెచ్చుకోగూడదూ? ...." సాలోచనగా అన్నాడు రెడ్డిగారు.

ఆ ప్రశ్నకి రామానుజరావు ముఖంలో రంగులు మారేయి. లేని నవ్వు తెచ్చి పెట్టుకుంటూ "ముప్ఫై ఏళ్ళగా వండుకు తినేటందుకే అలవాటుపడ్డాను....." భారంగా చెప్పేడు రామానుజరావు.

రామానుజరావు సమాధానంలోని భావం రెడ్డిగారికి బోధపడినట్టులేదు. సంభాషణ ఎలా పొడిగించటమూ, అసలు విషయం ఏ విధంగా సేకరించటమూ అనే సందిగ్ధావస్థలో పడ్డాడు రెడ్డిగారు.

మరి...తమ సంతానం ఎక్కడున్నట్టు?"అని అడిగేడన్న మాటే గానీ తనప్రశ్న తనకే ఎబ్బెట్టుగా వున్నట్టు తోచింది రెడ్డిగారికి.

రామానుజరావు ఆలోచన్లు గతాన్ని తోడుతున్నాయో ఏమో..." ఓ రెండు నిముషాలు మౌనం వహించేడు.

"అదంతా చిత్రమైన కథలెండి.

—కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది..." శూన్యంలోకి చూస్తూ నిర్వేదంగా జవాబిచ్చాడు రామానుజరావు.

చెప్పుకోలేని బాధేదో రామనుజరావులో అంతర్గతంగా

ఇమిడి వుందనే యదార్థం చూచాయగ పసిగట్టగలిగేడు రెడ్డిగారు.

"అన్ని పన్లూ మీరే స్వయంగా చేసుకోవటం చూస్తుంటే ... మా ఇంటిల్లిపాదికీ బాధగా వుంది...' అర్థోక్తిలో ఆగిపోయాడు రెడ్డిగారు.

వంటరి జీవితం, చేసుకున్నా చేసుకోకపోయినా సరి పోతుంది. కాకపోతే పస్తులుండలేను గనుక వేళకి రెండు మెతుకులు వుడకేసుకోవాల్సి వస్తుంది" వేదాంతిలా మాట్లాడేడు.

"నేనొచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నట్లున్నాను... ఈ ఊళ్ళో మీకేది కావలసివచ్చినా నన్నడగండి! మీకే లోటూ రానీయను" కూర్చున్నవాడల్లా లేచి వెళ్ళిపోయాడు రెడ్డిగారు.

వెళ్ళిపోతున్న రెడ్డిగారి వేపు నిశ్చలంగా చూస్తూ వుండి పోయాడు రామానుజరావు.

గతం ఎప్పుడో మర్చిపోయి గుండె రాయి చేసుకున్న రామానుజరావుకి క్షణం క్రితం రెడ్డిగారు వేసిన ప్రశ్నలు తన జీవిత చరిత్ర పుటల్ని తిరగవేశాయి.

మానవమాత్రులు వూహించని ఘోరం జరిగి పోయినా... దైవం తనను శపించినా ... ఇంకా బ్రతికి

వున్నాడు. తను ఎవరి కోసం బ్రతకాలీ అని ప్రశ్నించుకుని నిరుత్సాహపడకుండా... ఆయిష్షు తీరేదాకా బ్రతక్క తప్పదనే మూఢవిశ్వాసంతో రోజులుదొర్లిస్తున్నాడు వంటరిగా. అంతే!

పీడకలలాంటిగతం భయంకరంగా మరోసారి కళ్ళ ముందు మెదిలింది. కళ్ళుచెమర్చేయి. బాధగానిట్టూర్చాడు.

తన ఆశలను సమాధిచేసి ... సుఖాన్ని దూరం చేసుకుని ... స్వార్థ చింతనను పరిత్యజించి ... వంటరిగా జీవితాన్ని వెళ్ళమారుస్తూ...జీవితచరమాంకాన్ని చేరుకున్నాడు.

ఆ రాత్రంతా రామానుజరావు మనసు నిండా ఆలోచనలే! కంటి మీద కునుకే లేదు!

స్కూలుకెళ్ళగానే పోస్ట్‌మేన్ వచ్చి టపా అందించి వెళ్ళేడు.

ఒక్కొక్కటిగా వుత్తరాలను చదవ నారంభించేడు రామానుజరావు.

చివరి వుత్తరం చదివి అదిరి పడ్డాడు.

మరో రెండు రోజుల్లో డి. ఇ. వో. ఇన్స్పెక్షన్ వున్నట్టు వుత్తరం అది !

ఇన్స్పెక్షన్ అనగానే రామానుజరావు కలవరపడ్డాడు.

పేరుకు హైస్కూలన్న మాటేగాని ... సగం మంది పిల్లలు స్కూలుకే రారు — విద్యార్థులు కూర్చునేటందుకు ఫర్నిచర్ లేదు. టీచింగ్ స్టాఫ్‌లో సగంమందిబదిలీ అయివెళ్ళిపోయారు. వారి స్థానే కొత్త పోస్టింగ్సు జరగలేదు.

ఇనిమిడి వుందనే యదార్థం చూచాయగ పసిగట్టగలిగేడు రెడ్డిగారు.

"అన్ని పన్లూ మీరే స్వయంగా చేసుకోవటం చూస్తుంటే ... మా ఇంటిల్లిపాదికీ బాధగా వుంది...", అర్థోక్తిలో ఆగిపోయాడు రెడ్డిగారు.

వంటరి జీవితం, చేసుకున్నా చేసుకోకపోయినా సరి పోతుంది. కాకపోతే పస్తులుండలేను గనుక వేళకి రెండు మెతుకులు వుడకేసుకోవాల్సి వస్తుంది" వేదాంతిలా మాట్లాడేడు.

"నేనొచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నట్లున్నాను... ఈ ఊళ్ళో మీకేది కావలసివచ్చినా నన్నడగండి! మీకే లోటూ రానీయను" కూర్చున్నవాడల్లా లేచి వెళ్ళిపోయాడు రెడ్డిగారు.

వెళ్ళిపోతున్న రెడ్డిగారి వేపు నిశ్చలంగా చూస్తూ వుండి పోయాడు రామానుజరావు.

గతం ఎప్పుడో మర్చిపోయి గుండె రాయి చేసుకున్న రామానుజరావుకి క్షణం క్రితం రెడ్డిగారు వేసిన ప్రశ్నలు తన జీవిత చరిత్ర పుటల్ని తిరగవేశాయి.

మానవమాత్రులు వూహించని ఘోరం జరిగి పోయినా... దైవం తనను శపించినా ... ఇంకా బ్రతికి

వున్నాడు. తను ఎవరి కోసం బ్రతకాలీ అని ప్రశ్నించుకుని నిరుత్సాహపడకుండా... ఆయిష్షు తీరేదాకా బ్రతక్క తప్పదనే మూఢవిశ్వాసంతో రోజులుదొర్లిస్తున్నాడు వంటరిగా. అంతే!

పీడకలలాంటిగతం భయంకరంగా మరోసారి కళ్ళ ముందు మెదిలింది. కళ్ళు చెమర్చేయి. బాధగానిట్టూర్చాడు.

తన ఆశలను సమాధిచేసి ... సుఖాన్ని దూరం చేసుకుని ... స్వార్థ చింతనను పరిత్యజించి ... వంటరిగా జీవితాన్ని వెళ్ళమారుస్తూ...జీవితచరమాంకాన్ని చేరుకున్నాడు.

ఆ రాత్రంతా రామానుజరావు మనసు నిండా ఆలోచనలే! కంటి మీద కునుకే లేదు!

స్కూలుకెళ్ళగానే పోస్ట్‌మేన్ వచ్చి టపా అందించి వెళ్ళేడు.

ఒక్కొక్కటిగా వుత్తరాలను చదవ నారంభించేడు రామానుజరావు.

చివరి వుత్తరం చదివి అదిరి పడ్డాడు.

మరో రెండు రోజుల్లో డి. ఇ. వో. ఇన్స్పెక్షన్ వున్నట్టు వుత్తరం అది !

ఇన్స్పెక్షన్ అనగానే రామానుజరావు కలవరపడ్డాడు.

పేరుకు హైస్కూలన్న మాటేగాని ... సగం మంది పిల్లలు స్కూలుకే రారు — విద్యార్థులు కూర్చునేటందుకు ఫర్నిచర్ లేదు. టీచింగ్ స్టాఫ్‌లో సగంమందిబదిలీ అయివెళ్ళిపోయారు. వారి స్థానే కొత్త పోస్టింగ్స్ జరగలేదు.

స్కూలు పరిస్థితి అంతా అస్తవ్యస్థంగా వుంది. పైగా తాను హెడ్మాస్టర్ చార్జి తీసుకొని రెండు నెలలైనా నిండ లేదు. పైపెచ్చు...లోగడ పనిచేసిన హెడ్మాస్టరు లైబ్రరీ ఫండ్స్ దిగమింగిన కారణంగా సస్పెండు అయ్యాడు. వాటి తాలూకూ ఫైళ్ళు కన్పించకుండా వున్నాయ్. ఇప్పుడా రికార్డులన్నీ తానెవిధంగా అధికారులకు చూపించగలడు ?

ఇలాంటి పరిస్థితుల్లో డి. ఇ. ఓ. ఇన్స్పెక్షన్‌కి రావటం తన పాలిటి శాపంగా తోచింది రామానుజరావుకి. డి. ఇ. ఓ చేత తను నానామాటలూ పడాల్సివస్తుంది. కొత్తగావచ్చిన తనను అసమర్థుడికింద భావించే అవకాశం వుంది.

ఇన్నేళ్ళ సర్వీసులో తాను ఏనాడూ ఎవరిచేతా పల్లెత్తుమాట పడ్లేదు.

ఇప్పుడు తన బాధ్యత పెరిగింది. హోదా పెరిగింది.

రామానుజరావులో తత్తరపాటు మొదలైంది.ఆందోళన పడసాగేడు.

ఇలాంటి పరిస్థితుల్లో రెడ్డిగారి సాయం తనకెంతైనా అవసర మన్పించింది.రెడ్డిగారి అండదండలులేకపోతే ఈగండం గట్టెక్కడం కష్టంగా తోచింది రామానుజరావుకి.

ఇన్నేళ్ళసర్వీసులో తానెన్నోవూళ్ళు తిరిగేడు. ఎందరో అధికారులను చూశాడు. అందరిచేతా మంచి అన్పించు కున్నాడు.

కానీ ... ఇప్పటి స్కూలు పరిస్థితి చాలాదారుణంగా వుండటంతో ఇన్స్పెక్షన్ తాను మాట పడకుండా వుండటం ఎలాగని తీవ్రంగా ఆలోచించసాగేడు.

ఎవరో చేసిన పొరపాట్లకి, తప్పులకి నిందితుడిలా తాను తలవంచుకు నిల్చోవలసివస్తుంది.

ప్రమోషన్ మీద తాను బదిలీ అయిరావటంతో ఎంతో ఆసక్తితో శ్రద్ధతో స్కూలుని బాగు చెయ్యాలనుకున్నాడు. విద్యార్థులను, టీచింగ్ స్టాఫ్ని తీర్చి దిద్దాలనుకున్నాడు — కానీ తానొచ్చిన రెండు నెలలలో ఏమీ చెయ్యలేకపోయాడు. అప్పటికీ స్కూలు పరిస్థితి స్థితిగతులు వివరిస్తూ పై అధికారులకు ఒకటి రెండు రిపోర్టులు పంపగలిగేడు. అంతే!!

ఆ రోజంతా రామానుజరావుమనసు మనసులోలేదు.

సాయంత్రం అయిదుగంటలకి కాళ్ళీడ్చుకుంటూ నిర్జీవంగా ఇల్లు చేరుకున్నాడు. — ఆ పూటకి వంట కూడా చేయాలన్పించలేదు.

రాత్రి ఎనిమిది గంటలైంది.

రెడ్డిగారు భోజనకార్యక్రమం ముగించుకుని పంచలో వున్న పట్టెమంచం మీద నడుము వాల్చాడు. చుట్ట వెలిగించి గుప్పుమని రైలింజనులా పొగవదుల్తూ దూలాలకేసి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

తన గదిలోంచి బైటికొచ్చాడు రామానుజరావు. నడుచు కుంటూ వెళ్ళి రెడ్డిగారి మంచం ప్రక్కగా నిల్చున్నాడు.

మాష్టారి రాకను గమనించి పడుకున్నవాడల్లా లేచి కూర్చున్నాడు రెడ్డిగారు. రామానుజరావు ముఖంలోకి లైటు వెలుగులో ఒకసారి తేరి పారచూశాడు.

"ఏంటి మాష్టారూ ... అలా దిగులుగా వున్నట్టు న్నారు ..." అనేసి పలుకరించి కూర్చోమని మంచంకేసి చెయి చూపేడు రెడ్డిగారు.

చల్లకొచ్చి ముంత దాచడం భావ్యంగా వుండదని "స్కూలు స్థితిగతులేమిటో మీకు తెలియనివికావు..." అంటూ సంభాషణ ప్రారంభించాడు రామానుజరావు.

"ఇంతకూ విషయమేమిటీ? —"

"డి. ఇ. ఓ, ఇన్స్పెక్షనుకొస్తున్నట్లు ఈ రోజే ఇంటి మేషన్ లెటరొచ్చింది... నాకెందుకో భయంగా వుంది. ఈ విషయంలో మీ సహాయ సహకారాలు నాకెంతైనా అవ సరం..."

ఆ మాటకి రెడ్డిగారు పగలబడినవ్వేడు. చుట్ట దూరంగా విసి రేడు.

అంతమాత్రానికే కంగారు పడతారేం మాష్టారు ? వాళ్ళువస్తారు పోతారు .."

“ అంత తేలిగ్గా భావించటానికి వీల్లేదు రెడ్డిగారూ. పైగా డి. ఇ. ఓ. చాలా స్ట్రిక్టుట కూడా...”

“మీరు అనవసరంగా గాభరా పడకండి! నే చెప్పేది ప్రశాంతంగా వినండి!. ఊరి చివర రహదారి బంగళాలో డి. ఇ. ఓ. గారికి విడిది ఏర్పాటు నే చేయిస్తాను. రెండు కోళ్ళు కోయించి బ్రహ్మాండమైన కే రే జి భోజనం పంపిస్తాను. అంతగా కావాలనుకుంటే... ఆ రాత్రికి రెండు ఫుల్ బాటిల్సు సరఫరా చేయిస్తాను. అక్కడితో ఆయన .. అదే... మీ డి. ఇ. ఓ. గారు చల్లబడతారు. మహా మహా మంత్రివరేణ్యులే మనం చేసే ఏర్పాట్లకి తలక్రిందులై పోతారు.

“ఆఫ్ట్రాల్ ఈయనెంత? ...” ధీమాగా చెప్పేడు రెడ్డిగారు.

రెడ్డిగారి చాణుక్య తెలివికీ... ప్లానుకీ రామానుజ రావు ఆశ్చర్య పోయినవాడల్లా తమాయించుకుంటూ “ఇప్పుడొచ్చే డి. ఇ. ఓ. ఆడమనిషండి!— యిటీవలే మన జిల్లాకి ఎక్కడి నుంచో బదిలీ అయివచ్చిందిట — ఆవిడగారు అసలే రూల్సు మనిషి! అందునా ఆడమనిషి! మన పప్పులేమీ వుడకవన్పిస్తుంది...” అదోలా అన్నాడు రామానుజం.

“ఆ...డ...మ.. ని ..షా? — ఐతే ఇంకేం? — సేటుకొట్లో బనారసు పట్టుచీరె నా ఖాతాలో రాయించి

తెప్పిస్తాను. మా ఆవిడచేత బంగళాకి నేరుగా సారె పంపి స్తాను. అక్కడితో ఆమెగారు చప్పచల్లారిపోయి మనం చెప్పినట్టు వింటుంది. ఎంతైనా ఆడమనిషి కదా... ఆడవాళ్ళకి చీరెలన్నా, పువ్వులన్నా ఇష్టంకదా..." కనుబొమ్మలెగరేస్తూ హుషారుగా అన్నాడు రెడ్డిగారు.

రామానుజరావుకి పరిస్థితి అంతా అయోమయంగా తోచింది.

ఆపదలో వున్నందుకు అడ్డుదోవ తొక్కితే... చివరికి పరిస్థితి విషమించి తన వుద్యోగానికే ముప్పు వస్తుందేమోఅనే భయం ఆవరించింది రామానుజరావుని.

మీరు నిశ్చింతగా వుండండి! — మీకు మాట రాకుండా చూచే పూచీ నాది! సరేనా!? — మీరు ఇంకా భోజనం చేసినట్టు లేదు — వెళ్ళి భోజనం చేసి హాయిగా నిద్రపొండి..."

రామానుజరావు మెల్లగా ఇంట్లోకి నడిచేడు.

*    *    *    *

బిళ్ళజవాను తీవిగ లోపలి కొచ్చి "అమ్మగారొచ్చేశారు ... క్రింద జీపులో వున్నారు..." హుకుం జారీ చేసినట్టు రామానుజరావుతో చెప్పేడు.

రామానుజరావు గుండెలో రైళ్ళు పరుగెత్తేయి.

ఉలిక్కిపడి తక్కున కుర్చీలోంచి లేచాడు. గబగబా మెట్లుదిగి క్రింది హాల్లోకొచ్చాడు.

అప్పటి వరకు జీపులో కూర్చున్న డి. ఇ. ఓ. హుం దాగా జీపు దిగింది.

ఆమె వయస్సు షుమారు నాలుగు పదులు దాటివుండ వచ్చు. ఐనా అధికారం హుందాతనం ఆమె వయస్సును కప్పి పెట్టినట్టు కన్పిస్తోంది.

ఖరీదైన నేతచీర ... బన్ను ముడి ... కుడిచేతికి రిస్ట్ వాచ్ ... గోల్డు ఫ్రేమ్ కళ్ళజోడు ... పసిమి ఛాయ ... మనిషి బొద్దుగా వుంది.

ఆమెను చూస్తూనే రెండు చేతులూ జోడించేడు రామానుజరావు.

ఎంత నిండైన విగ్రహం?!– ఏమా దర్జా? ... ఆడం బరం ... అందం వుండీ లేనట్టు ... లేక వున్నట్టు ... రెప్ప పాటు ఆమె కేసి నిశ్చలంగా చూస్తూ వుండిపోయాడు రామా నుజరావు.

ఆమె ముఖాన బొట్టుగానీ ... మెడలో పసుపుతాడు గానీ ... కాలికి మట్టెలుగానీ అవుపించలేదు. చేతులకు రెండు జతల బంగారు గాజులు...చెవులకు తెల్లరాళ్ళ దిద్దులు మాత్రం వున్నయ్.

ఈమె వివాహితా? వితంతువా? అనేసి ఒక్కక్షణం ఆలోచించాడు రామానుజరావు.

రామానుజరావు అందించిన నమస్కారాన్ని అందు కున్న డి. ఇ. ఓ. ఆయన్ను ఓరకంటితో నఖశిఖ పర్యంతం చూచింది. నొసలు చిట్లించింది. కళ్ళజోడు చేతిలోకి తీసుకుని పైట చెరగుతో గ్లాసెస్ తుడిచి మళ్ళీ పెట్టుకుంది.

"రండి ... దయచేయండి ... ఆహ్వానించేడు రామా నుజరావు. మాటల్లో తత్తరపాటు మిళితమైంది.

డి. ఇ. ఓ. మౌనంగా ముందుకు నడిచింది. స్కూలు పిల్లల సంఖ్య గురించి టీచర్ల పరిస్థితి గురించి ఏవేవో ప్రశ్నలు వేస్తోంది నడుస్తూనే.

తగినరీతిలో జవాబిస్తున్నాడు రామానుజరావు.

స్కూలు ఆవరణ అంతా కలియచూచింది. కామెంట్ చేసింది. ఇంకా ఏవేవో అడగాలనుకున్నా అడగలేక పోయింది.

క్లాస్‌రూమ్స్ విజిట్ చేస్తూ "ఫర్నిచర్ లేనట్టుంది... పిల్లల సంఖ్యకూడా చాలా పూర్‌గా వుంది..." అంది.

నోరు మెదపలేకపోతున్నాడు రామానుజరావు. ఆమె ముఖంలోకే పదే పదే చూస్తున్నా అతని ఆలోచన మరెటో వుంది.

టీచర్స్‌రూముకి రాగానే పేరుపేరునా అందర్నీ డి. ఇ. ఓ. కి పరిచయం చేశాడు రామానుజరావు.

మేడ మెట్లెక్కుతుండగా సూర్యకాంతం పరిస్థితి గురించి క్లుప్తంగా చెప్పేడు. అన్నీ వింటున్నదానిలా "ఉఁ!...ఊఁ...!" అనిమాత్రం ముక్తసరిగా అంటోంది.

మేడమీది గదిలోకి రాగానే ప్యూన్ని కేకేసి ఫ్లాస్కులో రెండు బ్రూ కాఫీ తెమ్మని చెప్పి పంపేడు.

ఇన్స్పెక్షన్కి బయలుదేరే ముందు ఎన్నో విషయాలు క్షుణ్ణంగా పరిశీలించాలనుకున్నా తీరా వచ్చేక ... మనసు మూగపోయినట్టయింది. నోటివెంట మాట రాకుండా పోయింది.

"తమరు నా కుర్చీలో కూర్చోండి. నేను నిలబడతాను.." ఆమెముఖంలోకి పదేపదే చూస్తూ అన్నాడు రామానుజరావు.

మేడమీది గదిలోంచి దూరంగా వున్న ప్లేగ్రౌండు కేసి చూస్తూ "మీరు కూర్చోండి..." అంది డి. ఇ. ఓ. తాను కుర్చీలో కూర్చుని రామానుజరావుని నిలబెట్టేటందుకు ఆమెకు మనస్కరించటం లేదు.

రామానుజరావు ముఖంలోకి పదేపదే చూడాలని అనిపిస్తున్నా చూడలేని అశక్తురాలౌతోంది. లేని గాంభీర్యాన్ని తెచ్చిపెట్టుకో ప్రయత్నిస్తోంది. దిక్కులు చూస్తుంది. ఏదో అడగాలని మరేదో ప్రశ్నించాలనీ ప్రయత్నిస్తోంది.

ఇక ఒక్క క్షణం కూడా అక్కడ వుండలేని బలహీనురాలౌతుంది.

"మళ్ళీ ఈవినింగు వస్తాను .." అనేసి గిరుక్కున వెనక్కు తిరిగి మేడమెట్లు దిగింది.

గబగబా నడిచి వెడుతున్న డి. ఇ. ఓ. ను అనుసరించాడు రామానుజరావు.

ఆమె ఎక్కిన జీపు కదిలింది.

వెడుతున్న జీపుకేసి చూస్తూ శిలాప్రతిమలా నిల్చుండి పోయాడు రామానుజరావు.

రామానుజరావులో ఏదో అనిశ్చలత మరేదో ఆరాటం... రకరకాల ఆలోచన్లు... మనిషిని మెలికలు తిప్పేస్తోంది.

ఈమెను గతంలో చూచిన గుర్తు! ఎక్కడ? ఎప్పుడు?.. ఈమె అరవింద కాదుగదా?...హుఁ! యింకా యెక్కడి అరవింద!?

రామానుజరావు ఆలోచన్లు గతంలోకి దొర్లి పోయాయి.

ముప్ఫైఏళ్ళనాటి మాట!

భద్రాచలంలో వుండగా తనకు వివాహమైంది. అర వింద లాంటి అందమైన అమ్మాయిని పెళ్ళాడ గలిగినందుకు గర్వించాడు రామానుజరావు.

పెళ్ళి కాగానే మూడు నిద్రలు ముగిసినయ్.

అత్తవారింట మళ్ళీ మూడునిద్రలు చేయాలని రాజమండ్రి వెళ్ళేటందుకు పెళ్ళివారంతా భద్రాచలం నుండి లాంచీలో బయలు దేరారు.

లాంచీలో తను .. తనప్రక్కనే అరవింద!

తెల్లని వెన్నెల ... పసుపు బట్టలతో లాంచీలో ప్రయాణం ... తడి ఆరని తీపి ఆలోచనల్లో... ఎంతో ఆహ్లాదంగా వుంది.

అరవిందచేతిని తన చేతుల్లో ఇముడ్చుకొని మృదువుగా నొక్కేడు తర్వాత హృదయానికి హత్తుకున్నాడు.

నిజంగా తాను అదృష్టవంతుడు! కుందనపు బొమ్మ లాంటి అరవింద తన అర్ధాంగి కావటం తన అదృష్టమే!

లాంచీ సాగిపోతోంది. చల్లని గాలి, ఏదో తన్మయత్వం. మధురానుభూతులు తీపి కోరికలు...

ఉన్నట్టుండి ఆ కా శ ం మేఘావృతమైంది. కారు మబ్బులు ఆకాశాన్ని కమ్మేశాయి. జోరున వర్షం కురవటం మొదలైంది.

అరవిందని పొదివి పట్టుకున్నాడు రామానుజరావు. అంతటి ఆనంద సమయంలోనూ ఏదో భీతి .. కాదు భయం ఇద్దరిలోనూ చోటు చేసుకుంది.

వర్షం వుధృతమైంది.

హోరుగాలి తాకిడికి... వర్ష పుజోరుకి కాగితం పడవ లాగా లాంచీ వూగిపోతోంది.. చిమ్మచీకటిలో దారి తెన్నూ తెలీకుండా లాంచీ పయనిస్తోంది.

బంధువర్గంలో కలకలం బయలుద్దేరింది. అంతా ఆందో ళన పడసాగేరు ప్రయాణం సుఖవంతం అవుతుందో కాదోని.

ఒకవైపు ఆనందపు వెన్నెల! మరో వైపు భయాం దోళనల చీకటి!!

ఉన్నట్టుండి లాంచీ తల్లక్రిందులైంది.

అంతే! —

తాను ఎలా బ్రతికిబైటపడ్డాడో అనూహ్యం. మృత్యు వాతబడ్డ తను ఎలాగో బ్రతికి బట్టకట్టేడు. కానీ జీవితం అంధ కారమయమైంది.

అరవిందతోపాటు తనూ ఎందుకు చచ్చిపోకుండా మిగిలిపోయాడని రోదించాడు. గుండెలు బాదుకున్నాడు.

అరవిందకే అంకితమైపోయిన తాను మళ్ళీ పెళ్ళి చేసుకోకుండా... జీవచ్ఛవంలా బ్రతికివున్నాడు.

"కాఫీ తెచ్చాను సార్..." అని ప్యూను అనడంతో రామానుజం వులిక్కిపడి ఆలోచనల నుండి తేరుకున్నాడు.

తనను తాను సంబాళించుకుంటూ అక్కడ్నించి కదిలేడు.

*　　*　　*　　*

డి. ఇ. ఓ. జీపులో గెస్టహౌస్ ఎలా చేరుకుందో ఆమెకే తెలీలేదు.

వచ్చీరాగానే బెడ్ మీద వాలిపోయింది.

రామానుజరావుని చూడగానే తల తిరిగినట్టయింది. తన కళ్ళను తానే నమ్మలేకపోయింది.

రామానుజరావుని తనభర్తగా పోల్చుకోగలిగింది— కానీ... ఆయనే తనను గుర్తించినట్టులేదు. లేకుంటే ఆయన ముఖకవళికల్లో మార్పు ప్రస్ఫుటం కాలేదేం?

మనిషిలో ఎంత మార్పు? వృద్ధాప్యం తాలూకు ఛాయలు బాగా కన్పించాయి. మొదటి చూపులో గుర్తించి పోల్చుకోవడం కష్టమైంది. తాను పోల్చుకోగలిగింది. కానీ... ఆయన తనను గుర్తించినట్టు లేదు.

అయితే.... తానిప్పుడు విధవరాలు కాదు. దైవం తనకు అన్నివిధాలా అన్యాయం చేశాడనుకొని వాపోయింది ఇన్నేళ్ళుగా.

పసుపుబట్టల్లో వుండగా ఇద్దరినీ గోదావరి మింగేసింది పొట్టనబెట్టుకుంది.

తానెలా బ్రతికి బైటపడ్డదో ఆదేవుడికే తెల్సు.

ఆస్పత్రిలో పదిరోజులున్న తర్వాత.... అనాధాశ్రమంలో చేరటం తప్పనిసరైంది. కష్టపడి చదువుకొని వృద్ధిలో

కొచ్చింది. ఆశలను మనసులోనే అణుచుకుంటూ ఇన్నేళ్ళూ గుండె రాయిచేసుకుని బ్రతికింది.

ఇన్నేళ్ళ తర్వాత తలవనితలంపుగా చనిపోయాడనుకున్న భర్త కళ్ళముందు అవుపించేసరికి అరవింద మనస్సు తేలికపడి ఆనందంతో వురకలేయసాగింది.

బహుశ... తనను పోల్చుకునేవుండివుంటారు. అయితే పలుకరించలేదేం? ఆప్యాయంగా మాట్లాడలేదేం?... ఆయనకేం? మగవాడు. తాను చచ్చిపోయిందనుకుని మళ్ళీ పెళ్ళి చేసుకుని పిల్లాపాపలతో హాయిగా కాలం గడుపుతూ వుండి వుండాలి.

మరైతే తన గురించి ఏమనుకుంటున్నట్టు?

ఓవైపు ఆనందం.... మరోవైపు అనుమానం.... అరవిందని తికమకపెట్టసాగేయి.

ఏదిఏమైనా తన భర్త సజీవులై వున్నందుకు సంబరపడ్డది.

ఎన్నాళ్ళకు... కాదు... యెన్నేళ్ళకు తన బ్రతుకులో నవవసంతం తొంగిచూచింది? – ఇలా జరుగుతుందని తాను కనీసం కలలోనైనా వూహించలేదు.

భర్త బ్రతికివున్నాడనే విషయం తెలీక తాను ఇన్నేళ్ళుగా వైధవ్యాన్ని అనుభవించింది.

పడుకున్న పరుపుమీద మితిమీరిన ఆనందంతో

అరవింద అటూ ఇటూ పొర్లింది. ఏదో గుర్తొచ్చిన దానికి మళ్లే గభాలున లేచింది.

ఫ్యూన్‌ని కేకేసి హెడ్మాస్టారుని పిల్చుకురమ్మంది.

బంగళా వాచ్ మెన్ కి డబ్బిచ్చిపంపి తిలకం సీసా తెమ్మంది.

* * * *

ఆగిన జీపులోంచి భయం భయంగా దిగేడు రామానుజ రావు. మనిషిలో భీతి తనను ఎందుకు రమ్మన్నట్టు?—

తలుపు తోసుకుని మెల్లిగా గదిలోకి అడుగు పెట్టేడు రామానుజరావు.

డి. ఇ. ఓ. ముఖంలోకి బితుకు బితుగ్గా చూశాడు. మనిషి నివ్వెరపోయాడు.

డి. ఇ. ఓ. నుదుట పావలా కాసంత తిలకం బొట్టు అవుపించింది.

అనుకోని మార్పుకి విస్మయం చెందేడు రామానుజరావు.

అయితే డి. ఇ. ఓ. తప్పకుండా అరవిందే అయి వుండాలి! — ఎన్నో రకాల కోణాల్లో ఆమె ముఖంలోకి చూశాడు.

అవును, అరవిందే! తన అరవిందే! ఇప్పుడు సంపూర్ణంగా పోల్చుకోగలిగేడు.

రివ్వున వచ్చి పాదాల మీద వాలిపోయింది అరవింద. మృదువుగా లేవనెత్తాడు రామానుజరావు.

ఒకరి బాహువుల్లో మరొకరు ఇమిడి పోయారు క్షణ కాలం. ఇద్దరి కళ్ళు ఆనందంతో చమర్చాయి.

ఎన్నో ఏళ్ళ తర్వాత రెండు పరితప్త హృదయాలు చేరువ అయినందుకు ఇద్దరూ తృప్తితో పొంగిపోయారు.

[ జూలై 81, స్వాతి. ]


యస్. వివేకానంద గారి

# ఈ పాపం ఎవరిది?

( ఆంధ్రప్రభ వారపత్రిక సీరియల్ )

నవల చదవండి!

ప్రతులకు :

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్ ప్రైజెస్,

మ్యూజియంరోడ్, విజయవాడ - 2.